తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

**జనంసాక్షి**

www.janamsakshi.org

**కరీంనగర్ - నిజామాబాద్**

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం

16 ఏప్రిల్ 2026

పేజీలు : 8

Follow :

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 15 జనంసాక్షి:** జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ తాగునీరు సరఫరా తీరుతెన్నులపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు చేపట్టడానికి ముందు స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని, చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నందున హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు నీటి సరఫరాలో

# నాటి ధరణి, నేటి భూభారతితో భూ సమస్యలు పరిష్కారమైనయా?

## ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** నాటి ధరణి, నేటి భూభారతితో భూ సమస్యలు పరిష్కారం అయినాయ.? అని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా బుధవారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పాత రెవెన్యూ చట్టాలను రద్దుచేసి ధరణి 20 20 ని తీసుకురావడం వలన భూ సమస్యలు అధికమై పోయాయని అన్నారు. ఇట్టి భూ సమస్యలను పరిష్కరించడానికి నేటి ప్రభుత్వం భూభారతి 2025 ని తీసుకురావడం జరిగిందన్నారు. అయినా భూ సమస్యలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల ఇండ్లు, 9 లక్షల ఇంటి ప్లాట్లు నిషేధిత జాబితాలోకి వెళ్లడం జరిగిందని, కరీంనగర్ పట్టణ శివారు ప్రాంతాలలో 4,500 ఇండ్లు నిషేధిత జాబితాలోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కొరివి వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఈనెల 18న ఉదయం 11 గంటలకు కరీంనగర్ పట్టణం లోని ఫిలిం భవన్ లో ఏర్పాటు చేసే సమావేశానికి బాధితులు వారికి మద్దతుగా ఆలోచన పరులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో నల్లాల కనకరాజు, ఐక్యవేదిక కన్వీనర్ పాశం మోహన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, ఐక్యవేదిక సభ్యులు ఆకుల కృష్ణ, పచ్చునూరి నరేందర్, గోగురి బాపు రెడ్డి, భూపతి రవికుమార్, మహమ్మద్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

# నెల 17న పెద్దపల్లిలో భారీ ఉద్యోగ మేళా నిర్వహణ

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 15(జనంసాక్షి) :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17 ఏప్రిల్ 2026న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ (టాస్క్) రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని,ఈ నెల 17న శుక్రవారం ఉదయం 10:00 గంటల నుంచి పెద్దపల్లి టాస్క్ (టాస్క్ )రీజినల్ సెంటర్, పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల టాస్క్ సెంటర్ లో డిప్లొమా,ఐటీఐ,ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలకు అర్హులని, ఈ డ్రైవ్‌లో ఏజే సొల్యూషన్, వార్క్స్ ఈవీ మోటార్స్), మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూల నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రెండు సెట్ల లేటెస్ట్ రెజ్యూమ్, అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రస్‌లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, నిర్ణీత సమయం కంటే ముందుగానే వేదికకు చేరుకోవాలని, జిల్లాలోని అర్హత కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని, మరిన్ని వివరాల కోసం పెద్దపల్లిలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అత్యుత్తమ మార్కులతో జాతియ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో, ఎప్రిల్ 15 (జనంసాక్షి) :** విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలతో బోధించినట్లయితే సంచలనాత్మక ఫలితాలను సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో సీబీఎస్ఇ ఫలితాల్లో సంచలనాత్మక ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పాత్రికేయుల సమావేశానికి, విద్యార్థుల సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చాలా చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ బోధన సిబ్బందితో బోధన అందిస్తూ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రశంసనీయమైన మార్కులను సాధింపచేస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం రోజు ప్రకటించినటువంటి సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్ కి చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు.103 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నూతన చరిత్రను సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. సానిక 494, ఆదిత్య 492, ఎం.శ్రీహిత, ఏ.హర్ష, ఏ.శ్రీనిత 490 మార్కులు, కె.ఓం కార్తికేయ, కె.అస్మిత, కె.అభిజ్ఞ 488 మార్కులు, ఏ.స్వరవిస్తృతి 487 మార్కులు, ఎం.శ్రీగౌరి 486 మార్కులు, కె.వర్దిని 485 మార్కులు, ఉదయశ్రీ, వి.అభిరామ్ -484,కె.మోక్ష్, జి. సాయి సుశేన్, ఈ ప్రమేష్ రెడ్డి 483 మార్కులు సాధించారని విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.

ప్రారంభించిన నాటి నుండి అల్ఫోర్స్ సీబీఎస్ఇ పై చేయి సాధిస్తుందని ఘనవిజయాలను సాధించుటకై తోడ్పాటు అందిస్తున్న తల్లిదండ్రులకు, అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయిలో మెరిసినటువంటి విద్యార్థులందరికీ అభినందనలు తెలిపి పుష్పగుచ్చాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేసి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కార దిశగా

## అధికారులు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

**కాల్వ శ్రీరాంపూర్,ఏప్రిల్ 15(జనంసాక్షి) :** భూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో పలు వ్యవసాయ భూములను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూభారతి లోని ఆన్లైన్ పెండింగ్ లు త్వరతి గతిన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాముడు ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును సన్మానించిన (టీఎన్జీవో) సంఘం జిల్లా జేపీసీ చైర్మన్ బొంకురి శంకర్



**పెద్దపల్లి,ఏప్రిల్ 15(జనంసాక్షి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలల్లో పాల్గొన్న రాష్ట్ర ఐటి శాఖ ఢ అసెంబ్లీ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా (టీఎన్జీవో) సంఘం జేపీసీ చైర్మన్ బొంకురి శంకర్ శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ 5ఐదు కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి బస్టాండ్ ఆవరణలో లింబ్రా పార్క్ ఏర్పాటు చేయడానికి, అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ భవనానికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు కు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కు మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలుపుతూ పెద్దపల్లి అభివృద్ధికి మరింత కృషి చేయాలని అభినందించారు. వారితోపాటు టీఎన్జీవో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కప్ తో క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందుతుంది

## - చల్మెడ లక్ష్మీనరసింహారావు



**రుద్రంగి ఏప్రిల్ 15 (జనం సాక్షి)**
రుద్రంగి మండలంలో బుధవారం కెసిఆర్ కప్ టోర్నమెంటు ఫైనల్లో రుద్రంగి రాయల్స్ మరియు రుద్రంగి రేబల్స్ జట్లు తలపడగా రుద్రంగి రాయల్స్ విజేతగా నిలిచింది.గెలిచిన టీం కు 50వేల నగదు బహుమతి,రన్నరప్ గా రుద్రంగి రెబల్స్ కు 20 వేల బహుమతి చల్మెడ చేతుల మీదుగా అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దయ్యాల రాజు నిలువగా ఆయనకు 3వేల నగదు బహుమతి,బెస్ట్ బ్యాట్స్ మెన్ తిరుపతి వెయ్యి రూపాయల నగదు బహుమతి,బెస్ట్ బౌలర్ దయ్యాల రాజు వెయ్యి రూపాయలు రూపాయల నగదు బహుమతిలను అందజేశారు. అలాగే మిగిలిన రెండు జట్ల క్రీడాకారులకు మెడల్స్ ను అందజేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి లక్ష్మీనరసింహారావు గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేస్తూ.... పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నీని చేపట్టినట్లు తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు.యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు.గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని తెలిపారు.ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా ముగించిన మండల నాయకులకు, టోర్నమెంట్ నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేగవత్ తిరుపతి,సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మండల మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, సీనియర్ నాయకులు మంచే రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్,నాయకులు కంటే రెడ్డి,గెంటే ప్రశాంత్,దుబ్బ రవి,మణిదీప్,నరేందర్, రాజు,వార్డు సభ్యులు,కార్యకర్తలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటి సమస్య తలెత్తకుండా

# ముందస్తు చర్యలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నివాస ప్రాంతాలతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు సమృద్ధిగా శుద్ధి జలాలు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఆవాసంలో ఒక్కో నివాస గృహం వారీగా శుద్ధి జలాలు అందేలా నీటి సరఫరా వ్యవస్థను చక్కదిద్దాలని, కుళాయిల బిగింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయించాలన్నారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఎంపీఓలు, ఏ.ఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

**తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు**

అన్ని అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించదల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమ్గల్ మండలం గోన్ గొప్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు తరగతి గదులతో పాటు, ల్యాబ్ రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు ఉన్నారు.



### వాహనదారులు వాహనాలు నడిపేటపుడు

# జాగ్రత్తలు పాటించాలి

**వీణవంక ఏప్రిల్ 15 (జనంసాక్షి)**
వీణవంక ప్రతీ వాహనదారుడు వాహనం నడిపేటపుడు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల విద్యాధికారి శోభారాణి అన్నారు. వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో బుధవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, గ్రామస్థులతో స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో మానవా హారం ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శోభారాణి మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపరాదని,18 ఏళ్ళు పైబడిన వారే వాహనాలు నడుపాలని అన్నారు.వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి నడుపరాదని, ట్రిపుల్ రైడ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రత వారోత్సవాల గురించి తెలియజేయాలని అన్నారు.అనంతరం ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో ఎస్ తిరుపతి ఆధ్వర్యంలో వాహనం నడిపేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులచే పోటస్టుకార్డు రాయించి పోస్టు చేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక ఉపసర్పంచ్ తాళ్ళపెల్లి మహేశ్ గౌడ్,పాలకవర్గ సభ్యులు,నాయకులు బాబురావు, సంపత్రెడ్డి,సమ్మిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### తెలంగాణ జాగృతి పార్టీలో చేరిన

# వైఎస్ఆర్టిపి నాయకులు



**జమ్మికుంట, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**
జమ్మికుంట పట్టణానికి చెందిన వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు అంబాల హరీష్ తో పాటు యూత్ నాయకులు రితీష్, నరేష్, సురేష్, విజయ్, శ్రీనివాస్, రమేష్ లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆ పార్టీలో చేరారు.మంగళవారం రోజున కవిత వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం అంబాల హరీష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కవిత నాయకత్వంలో పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు.అలాగే యువతకు ప్రాధాన్యత ఇస్తూ సమాజ సేవ చేయడానికి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, స్థానిక స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తామని దానికి ఈ వేదిక అనుకూలమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### తనుగుల వాసి, ఉద్యమకారుడు

## అంబాల సదానందంకు దళిత రత్న అవార్డు..

**జమ్మికుంట, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**
జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామానికి చెందిన ఉద్యమకారుడు అంబాల సదానందంకు అరుదైన గౌరవం దక్కింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో "ధూమ్ ధామ్" తో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సందర్భంలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బోనమెత్తుకొని తనకున్న కళతో ప్రజల మనస్సును గెలుచుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వేదికలపై వందలాది కార్యక్రమాలలో బోనమెత్తుకొని నాడు ఉద్యమాన్ని కీలక దశలోకి తీసుకెళ్లడంలో తెలంగాణ ఉద్యమకారుడిగా తనదైన కీలకపాత్రను సదానందం పోషించారు. రాష్ట్రం ఏర్పడిన ఇన్నాళ్ల తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత ప్రజాపాలనలో ఆయనకు ఈగుర్తింపు లభించింది.మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన అంబాల సదానందం కు ఉత్సవ కమిటీ ఉపాధక్షులు బైరి వెంకటేష్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందజేశారు.ఈ సందర్బంగా అంబాల సదానందం మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి,అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అలాగే ఉత్సవ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రాష్ట్ర నాయకులు బత్తుల పాండు,సామజిక కార్యకర్త అంబాల రజనీకాంత్, జక్కె రాజేష్, అనిల్ సందీప్, అంబేద్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి

## గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**
విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు అన్నారు. బుధవారం గోదావరిఖని -2 టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ తెలంగాణ చౌరస్తా వద్ద రహదారి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన"అర్రైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. రోడ్ సేఫీ ట కాంపేనియన్ 2026లో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులచే మానవహారం నిర్వహించి, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోదావరిఖని-2 టౌన్ సిఐ ఎన్. ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం మైనర్ లు బండి నడపడం చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పిల్లలు తమ తల్లిదండ్రులకు లేఖ గురించి వివరిస్తూ "నాన్న నాకు దయచేసి హెల్మెట్ కొనివ్వండి, అమ్మకు హెల్మెట్ కొనివ్వండి" అని చెప్పాలని తెలిపారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులచే రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐ ఎం.డి. అహ్మదుల్లా, ఏఎస్ఐ సిహెచ్. తిరుపతిరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది సిహెచ్ రాజయ్య, శ్రీనివాస్, కుమార్లు పాల్గొన్నారు.



## సి. బి. యస్. ఈ. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో

# పారమిత విద్యార్థుల ప్రభంజనం

## పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు..

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** సెంట్రల్ బోర్డు సి.బి.ఎస్.ఈ విడుదల చేసిన పదవ తరగతి సిబిఎస్సి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఇట్టి ఫలితాలలో ఆప్షనల్ సబ్జెక్టులు కాకుండా,మెయిన్ సబ్జెక్టులలో 500 మార్కులకు 492 మార్కులతో చెన్న శ్రీశాంత్ జిల్లా లో మొదటి స్థానం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గోపికృష్ణ తెలిపారు..ఈ ఫలితాల్లో మొత్తం 347 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 100% ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధినీచారని వీరిలో యం. శ్రీ వర్షిణి 487, కె. అగస్త్య 486, యం. పంజ్వాని 485, గంప సహస్ర 485, యం. రాహుల్ 485 , సి. హెచ్. వెంకట మోక్షిత్ 485, దియా బుల్డాక్ 483, యం. సాయి అక్షర 481, యం. డి. అబ్దుల్ అరహాన్ లతీఫ్ 481, పి. రిధి 480 సాదించగా, సబ్జెక్టుల వారీగా 100 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు గణితం లో 3, ఆంగ్లం లో 2, తెలుగు లో 17 , సామాన్య శాస్త్రం లో 1, సాంఘీక శాస్త్రంలో 99% మార్కులు 4 గురు విద్యార్థులు సాధించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పద్ధతిలో ఎక్కడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లిదండ్రులకు చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, రశ్మిత, రాకేష్, , వి.యు. ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానో పాధ్యాయులు పి. గోపికృష్ణ సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, నాగరాజు, రాము, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



## రాంనగర్ జంక్షన్‌లో రహదారి భద్రతపై

# అవగాహన సదస్సు

**కరీంనగర్ క్రైమ్ ఏప్రిల్ 15 ( జనంసాక్షి )** కరీంనగర్ నగరంలోని రాంనగర్ జంక్షన్‌లో రహదారి భద్రతపై వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సిద్ధార్థ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల చైతన్యం కల్పించింది.ఈ సందర్భంగా విద్యార్థులు జంక్షన్ వద్ద భారీ మానవహారం చేపట్టి రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. బస్సు ఎక్కే విధానం, రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, త్రిపుల్ రైడింగ్ నిషేధం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అదనంగా, తల్లిదండ్రులు సురక్షితంగా ప్రయాణించాలని కోరుతూ విద్యార్థులు రాసిన లేఖలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సంజీవ్, ఇన్స్పెక్టర్ అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ట్రాఫిక్ పోలీసులు పాల్గొని రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేశారు.

## డార్విన్ హై స్కూల్ లో రోడ్ భద్రత వారోత్సవాల నిర్వహణ

### రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా "అరైవ్-అలైవ్"పై అవగాహన కార్యక్రమం..



**చిగురుమామిడి ఏప్రిల్ 15(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలో ని డార్విన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున"రోడ్డు భద్రత వారోత్సవాలు" నిర్వాహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్.ఐ. ప్రుద్విదర్ గౌడ్ గారు పాల్గొన్నారు.ఎస్.ఐ. పృధ్విధర్ గౌడ్ గారు మాట్లాడుతూ"ఎరైవ్ –అల్లివ్" అనే కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియమాల గురించి అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. పాదచారులు రోడ్డు పై సురక్షితంగా నడిచే పద్ధతులు మరియు వాహనదారులు హెల్మెట్ ధరించడం పై అవగాహన, సీట్ బెల్ట్ వాడకం,ముగ్గురు ప్రయాణించడం,మరియు మైనర్ డ్రైవింగ్ గురించి వివారించారు.తాగి వాహనం నడపడం,వేగంగా డ్రైవింగ్ చేయడం ఆత్మహత్యతో సమానం అని తెలియజేశారు. అలాగే ఇటివల వెలువడిన నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్ సాధించినా మార్కా శివేంద్రని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సమ్మిరెడ్డి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం "WEAR HELMET DAD BUY ONE FOR MOM & ME"అను పోస్టర్ ను స్కూల్ విద్యార్థులకు అందజేయడం జరిగింది.

## తెలంగాణ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో వానాకాలం 2026 విత్తనాల పై అవగాహన సదస్సు

**గన్నేరువరం, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి రైతు వేదికలో బుధవారం తెలంగాణ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో వానాకాలం 2026 విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ సీడ్ సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనం అందించడమే లక్ష్యంగా దోడ్డు రకాలు, సన్న రకాలు ఈ వానాకాలని సిద్ధం చేశాం అని చెప్పారు. ఈ సీజన్లో మే మొదటి వారం లో విత్తనాలు సప్లై చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో డాక్టర్. రాజ్ కుమార్, వ్యవసాయంలో వాడే పారాక్వాట్ అనే గడ్డి మందు పై అవగాహన అందించారు,ఈ గడ్డి మందుకు విరుగుడు లేదని, ఒకవేళ మనిషి గనుక అది సేవిస్తే ఖచ్చితంగా ప్రాణహాని జరుగుతుందని వివరించారు. అందుకని గవర్నమెంట్ ఈ గడ్డి మందుని బ్యాన్ చేయడం జరిగింది అని వివరించారు. డీలర్స్ గనక ఈ పారాక్వాట్ మందును అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఒక వేళ ఈ గడ్డి మందు రైతులు ముందే తీసి పెట్టుకుని ఉండి ఉంటే పిల్లలకి దూరంగా ఎవరికి తెలియని ప్రదేశంలో నిల్వ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏడిఏ మానకొండూర్ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి, కిరణ్మయి, ఏఈఓ అనూష, సాయికుమార్, అనూష నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గుండ్లపల్లి సర్పంచ్ పద్మ కొమురయ్య, గుండ్లపల్లి క్రాస్ రోడ్ సర్పంచ్ చింతల ఉమా, గోపాల్పూర్ సర్పంచ్ కవిత, చీమలకుంటపల్లి సర్పంచ్ ప్రకాష్ జంగిటి, యాస్వాడ సర్పంచ్ కటకం తిరుపతి, చొక్కారావుపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి,అధిక సంఖ్యలో రైతులు, డీలర్స్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించిన బోధన్ సబ్ కలెక్టర్

**బోధన్, ఏప్రిల్ 15 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణ శివారులోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో గల అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సందర్శించి జరుగుతున్న కార్యక్రమాలు, అడ్మిషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ మేరకు ఖాళీగా ఉన్న మ్యాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్, బేసిక్ డిజైనర్ డ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీఎన్సీ మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులకు గాను పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు విస్తృత అవగాహన కల్పించాలని, వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల వివరాలను భద్రపరచి భవిష్యత్తులో ట్రాకింగ్ మరియు విశ్లేషణ కోసం నిర్వహించాలని బోధన్ సబ్ కలెక్టర్ ఆదేశించారు.

## కాలేజీ టాపర్స్ లను సన్మానించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**బోధన్, ఏప్రిల్ 15 ( జనంసాక్షి ) :** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పలితాలలో ఉషోదయ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాదించి జిల్లాలోనే విశేష కీర్తి సాధించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొని టాపర్స్ కి శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సిపి సాయి చైతన్య మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాదించవచ్చని పేర్కొన్నారు. యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన కొనియాడారు. కాలేజీ చైర్మన్, కరస్పాండెంట్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి పట్టుదల వల్లే ఈ పలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్స్ దుష్యంత్, రమణి, సునీత, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దూడపై దాడి చేసిన చిరుత

## పోతిరెడ్డిపల్లిలో చిరుత కలకలం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 15, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లే గ్రామంలో ఓ చిరుత దూడపై దాడిచేసి చంపి తిన్న ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సదుల పూర్ణ కుటుంబం అటవి శివారులో ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటు జీవిస్తుంది.తమ ఇంటి సమీపంలోని గుడిసెల వద్ద గేదె, దూడను కట్టేయగా తెల్లవారుజామున లేచి చూసేసరికి దూడను చిరుత చంపింది. దీంతో ఆ గ్రామంలోని ప్రజలకు భందోళనకు గురవుతున్నారు.అదేవిధంగా చిరుత కలకలంతో గ్రామంలో ఒక్కసారిగా వాతవరణం వేడెక్కింది. వెంటనే ఆటవీ సిబ్బంది చిరుతను పట్టుకోవాలని పోతిరెడ్డిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## 07 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 15, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి బస్టాండ్ సమీపంలో మినీ వ్యాన్‌లో ప్రభుత్వ పంపిణి చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా బుధవారం వాహనాన్ని పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు. నారాయణపూర్ గ్రామానికి చెందిన వనరాసి కనుకయ్య అనే వ్యక్తి తన ఒమినీ మినీ వ్యాన్‌లో ప్రభుత్వం పంపిణి చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా ప్రభుత్వ అనుమతి లేకుండా తరలిస్తుండగా గొల్లపల్లి బస్ స్టాప్ వద్ద పట్టుకొని దాదాపు 07 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేయడం జరిగిందన్నారు. దాని విలువ 7వేల వరకు ఉంటుందని అట్టి వాహాన్ని సీజ్ చేసి నిందితునిపై, ఓమినీ మినీ వ్యాన్ యుక్తంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు.

## రోడ్డు భద్రత - మనందరి బాధ్యత

### ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్‌రెడ్డి

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 15, (జనంసాక్షి) :**

రోడ్డు భద్రత – మనందరి బాధ్యత అని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అరేవి అలీవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పోలీసులు సిరిసిల్ల – కామారెడ్డి ప్రధాన రహదారి ప్రక్కన ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమానికి డిఎస్‌పి కే. నాగేంద్రచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఈ సూచనలు డ్రైవర్లు జాగ్రత్తగా వాహనం నడపడానికి సహాయపడతాయన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సిఐ ఓ వెంకటేష్, ఎల్లారెడ్డిపేట ఎస్ఐ కే. రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.



## విద్యార్థులు కెరీర్ గైడెన్స్ ద్వారా తమ లక్ష్యాలను చేరుకోవాలి: జిల్లా సీపీ సాయి చైతన్య

### ఘనంగా ఉషోదయ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

**బోధన్, ఏప్రిల్ 15 ( జనంసాక్షి ) :**

విద్యార్థులు కెరీర్ గైడెన్స్ ద్వారా తమ లక్ష్యాలను చేరుకోవాలని అపుడే తాము చదివిన చదువుకు సాఫల్యత లభిస్తుందని జిల్లా సిపి సాయి చైతన్య స్పష్టం చేశారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాల ఒ ఉషోదయ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలను పట్టణ శివారులోని రమాకాంత్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల కేరింతలు ఆనందోత్సవాల మధ్య వార్షిక వేడుకలు ఆద్యంతం ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సిపి సాయి చైతన్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కెరీర్ గైడెన్స్ ద్వారా తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తాము నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు కృషి చేయాలని స్పష్టం చేశారు. సమాజంలో పెరిగిపోతున్న పోటీ తీవ్రతను అధిగమించేం దుకు ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా తమ గమ్యాన్ని ఓ నిర్దేశిత లక్ష్యంతో ముందుకు సాగాలని సిపి సాయి చైతన్య అన్నారు. అనంతరం ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎక్కడికెళ్లిన ఉషోదయ కళాశాలలో చదువుకున్నామని చెప్పాలని, చదువు నేర్పిన విద్యాసంస్థ, చదువు చెప్పిన గురువులు, తల్లిదండ్రులను జీవితాంతం గుర్తుంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విశిష్ట అతిథి విద్యావర్ధిని మాట్లాడుతూ, విద్య ద్వారానే విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని, సమాజంలో గౌరవంగా జీవించడానికి విద్య నేర్పిన గురువులు, విద్యాసంస్థ ముఖ్యమని ఆమె అన్నారు. కష్టపడి చదివినప్పుడే విద్యార్థి ఉన్నత స్థానాన్ని చేరుకోగలడని తెలిపారు. ఉషోదయ కళాశాలల ఛైర్మన్ సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో విద్యాసంస్థలు నడపడం సాహసోపేతమని, అందరి సహకారంతో విద్యా సంస్థలను ముందుకు తీసుకెళుతున్నామని స్పష్టం చేశారు. విద్యార్థులు కప్పపడి ఉత్తమ ఫలితాలు సాధించి నప్పుడే మా కృషికి ఫలితం దక్కుతుందని, ప్రతీ విద్యార్థి చదువుతో పాటు ఉద్యోగ కల్పనలో మం దుండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థు లచే ట్రాఫిక్ నియమాలపై రోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కళాశాలల డైరెక్టర్లు దుష్యంత్, సునీత, పట్టణ సీఐ వెంకటనారాయణ, ప్రిన్సిపల్ గంగాధర్, ఉషోదయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష..

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ముగ్గురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ఇద్దరికీ రూ.4వేలు జరిమానా విధించారు. ఒక వ్యక్తి రెండవసారి పట్టుబడగా, ఒక వ్యక్తికి రెండు రోజుల జైలుశిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించామన్నారు. సీఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపరాదని, నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ తెలిపారు.



## ఇసుక ట్రాక్టర్ల యూనియన్ సభ్యుల వాగ్విద్వాదం

**బిరెవిన్యూ, పోలీస్ అధికారులతో సద్దుమణిగిన వాగ్విద్వాదం..**

**బిమల్లుపల్లె ఇసుక రిచ్ సమస్యను అధికారులు పరిష్కరించాలి..గంభీరావుపేట శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు**

**గంభీరావుపేట ఏప్రిల్ 15 (జనం సాక్షి);**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లుపల్లి ఇసుక రిచ్ నుండి ప్రభుత్వ అనుమతులతో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను గంభీరావుపేట మండల కేంద్రంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. వెంటనే సమాచారం తెలుసుకున్న రెవెన్యూ పోలీస్ అధికారులు వచ్చి ట్రాక్టర్లను ఎందుకు అడ్డుకున్నారని అడగగా గంభీరావుపేట శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు గత నాలుగు రోజుల క్రితం మండలంలో తెలంగాణ ప్రభుత్వం ఇసుక ఆన్లైన్ విధానాన్ని ప్రవేశపెట్టగా మండలంతో పాటు వివిధ మండలాల్లో ఇసుక రిచ్ ల నుండి ఆన్లైన్లో అనుమతి పొందగా గంభీరావుపేట మండలం మల్లుపల్లి ఇసుక రిచ్ నుండి ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ అనుమతులతో రిచ్ వద్దకు గంభీరావుపేట ట్రాక్టర్లు వెళ్ళగా మల్లుపల్లె ప్రాంత రైతులు గాని సంబంధిత గ్రామస్తులు రిచ్ నుండి ఇసుకను తీయనీయకుండా అడ్డుకున్నారు తెలిపారు గంభీరావుపేట సంబంధించిన ట్రాక్టర్ ఇసుక రిచ్ రావద్దని కొంతమంది గ్రామస్తులు అడ్డుపడ్డారు. రెవెన్యూ అధికారులకు తెలిపినప్పటికీ ఇసుక తీయనియ్యకపోవడంతో ఖాళీ ట్రాక్టర్లతో వచ్చామని తెలిపారు. మల్లుపల్లి నుండి ఇసుక రిచ్ నుండి వస్తున్న టాక్టర్లను గంభీరావుపేట ట్రాక్టర్ యూనియన్ అడ్డుకోగా మాకు అనుమతులు ఉన్నప్పటికీ మమ్మూలను ఇసుక తీయనీయకుండా రిచ్ నుండి మీరు ఎలా తీసుకొస్తారని మా గ్రామం నుండి ఇసుక ట్రాక్టర్ రావద్దని అడ్డుకున్నారు వెంటనే ఎస్సై అనిల్ కుమార్ చేరుకొని మల్లుపల్లె ఇసుక ట్రాక్టర్లను వెళ్లగొట్టి మీ సమస్య ఏమైనా ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు తెలిపారు. యూనియన్ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఇసుక రిచ్ నుండి ఇసుకను తీయకుండా అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసి మండల తాసిల్దార్ మారుతి రెడ్డికి వినతి అందించారు.





# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## ‘అరైవ్-అలైవ్’ఆక్స్ఫర్డ్, మోడల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సులు: ఎస్పై అనిల్ కుమార్




**గంభీరావుపేట ఏప్రిల్ 15 (జనంసాక్షి)** తెలంగాణ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక’ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, బుధవారం రోజు గంభీరావుపేట మండలంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం, దమ్మన్నపేట మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు ‘అరైవ్–అలైవ్’ అవగాహన సదస్సును నిర్వహించారు.? ఈ కార్యక్రమానికి ఎస్ఐ అనిల్ కుమార్,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మీరు గాని మీ తల్లిదండ్రులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు వహించాలని కొన్ని సూచనలు చేశారు, విద్యార్థుల చేత పరీక్ష నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రాణనష్టాన్ని నివారించేందుకు ప్రజలు పాటించాల్సిన కనీస జాగ్రత్తలను వివరించారు. హెల్మెట్ ధారణ: ద్విచక్ర వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణరక్షక కవచంలా పనిచేస్తుందని సూచించారు.మద్యం సేవించి డ్రైవింగ్ వద్దు: మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల డ్రైవర్‌కే కాకుండా, రోడ్డుపై వెళ్లే ఇతర అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం ఏకాగ్రతను దెబ్బతీస్తుందని, అది ప్రమాదాలకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు.?సదస్సు అనంతరం, రోడ్డు రవాణా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని, విద్యార్థుల చేత ప్రమాదాల గురించి పరీక్ష నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎస్పై అనిల్ కుమార్ తో పాటు వారి సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు..



# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**రాయికల్ (జనంసాక్షి):** రాయికల్ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ బుధవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామా కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు.జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలి

## మల్లాపూర్ ఎస్ ఐ అనిల్

**మల్లాపూర్, ఏప్రిల్ 15(జనంసాక్షి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాభావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మండల కేంద్రం లో జడ్పీ పీ హెచ్ ఎస్ పాఠశాలలో 150 విద్యార్థులకు మల్లాపూర్ ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మైనర్ లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వంటి అంశాలేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించాలని కోరారు. ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారనివివరించారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు మొబైల్లో ఎలాంటి అప్లికేషన్ వచ్చిన వాటిని ఓపెన్ చేయవద్దని దీనివల్ల ఎందరో అమాయకుల డబ్బులు కోల్పోయారని సూచించారు. అలాగే రోడ్డు నిబంధనలపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమం ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మూత్ర శాలలు శుభ్రం చేసిన సామాజిక కార్యకర్త



**మల్లాపూర్, ఏప్రిల్ 15 (జనంసాక్షి)** మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి పాత బస్ స్టాండ్ లో ఉన్న మూత్ర శాలలో ఉన్న చెత్త ను ఊడ్చి, తరువాత సర్ఫ్ వేసి శుభ్రం చేసారు. ఇటీవలే ఇతను డ్రైనేజీ లు కూడా శుభ్రం చేసిన విషయం తెలిసిందే. పలువురు మల్లాపూర్ గ్రామస్తులు మరియు ఇతర గ్రామాల ప్రయాణీకులు సైతం వెంకట్ రెడ్డి సామాజిక స్పృహ ను అభినందించారు.

# నిరుపేద పేషెంట్ చికిత్సకు నీడ నుంచి ఆర్థిక భరోసా..



**గోదావరిఖని, జనంసాక్షి :** నిస్సహాయ నిరుపేద రోగులకు అండగా నిలుస్తూ.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీడ సంస్థ, మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకుంది. స్థానిక గంగనగర్‌కు చెందిన అరసం అనిల్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు, తల్లి ఉన్నారు. ఇటీవల అనిల్‌కు లివర్, ప్యాంక్రియా సమస్యలు తీవ్రమై, డాక్టర్లు అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స కోసం అప్పులు చేసి ఖర్చు పెట్టడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందేందుకు వెళ్లేందుకు కూడా కనీస ప్రయాణ ఖర్చులు లేక ఇబ్బంది పడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న నీడ సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, ‘మన 100 రూపాయలు సమాజం కోసం’ గ్రూప్ ద్వారా స్పందిస్తూ, అనిల్ చికిత్సకు ?5,000 (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, “అనిల్‌కు పాంక్రియ సమస్య తీవ్రంగా ఉండటంతో శస్త్రచికిత్స అత్యవసరమని, సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయం చేస్తే, ఒక కుటుంబాన్ని కాపాడగలుగుతామని తెలిపారు. అలాగే అనిల్ చికిత్స కోసం దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.సహాయం చేయదలచిన వారు సంప్రదించవలసిన వివరాలు: అనిల్ సోదరుడు ? 9949376610 సింగతి హరిప్రసాద్,ఫోన్ పే /గూగుల్ పే ద్వారా సహాయం చేయవచ్చు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శన

కథలాపూర్, ఏప్రిల్ 15(జనం సాక్షి ) కథలాపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం రోజున రైతులు అనేక రోజులుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వేగవంతంగా కొనుగోలు చేయాలని కోరుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు మండల కేంద్రంలో కొనుగోలు ఎక్కువగా కొనుగోలు చేయలేదు కేవలం రెండు లారీల మొక్కజొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది. రైతులు అనేక కష్టాల తో మొక్కజొన్న పంటను పండిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో మార్క్ పేడు ద్వారా కొనుగోలు చేయవలసి ఉండే కానీ ఆలస్యం కావడం వల్ల రైతులు ఇతర వ్యాపారులకు మరియు దళారులకు మొక్కజొన్న అమ్ముకోవడం జరిగింది దాదాపు 1800 రూపాయలకు మాత్రమే మొక్కజొన్న విక్రయించడం జరిగింది. కొనుగోలు కేంద్ర పరిశీలనలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు భారతీయ జనతా పార్టీ నాయకులు గాంధారి శ్రీనివాస్ ప్రసాద్ కాసోజు ప్రతాప్ మహేష్ తెడ్డుమహేష్ జీవన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.



# ఉల్లంపల్లిలో నాణ్యత లోపంతో సిసి రోడ్డు నిర్మాణం పనులు..

### అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానన్న వార్డు సభ్యుడు సయ్యద్ షరీఫ్



**చిగురుమామిడి ఏప్రిల్ 15(జనంసాక్షి):** నాణ్యత లోపంతోపాటు సీసీ రోడ్ల నిర్మాణంలో ప్రతిరోజు నీళ్లు పట్టకపోవడంతో తక్కువ కాలంలోనే కంకర తేలిపోవడం,పగుళ్లు రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనీ,నాసిరకం మెటీరియల్ వాడకం, అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఉల్లంపల్లి గ్రామ వార్డు సభ్యుడు సయ్యద్ షరీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో ఇటీవల పోసిన సిసి రోడ్ల నిర్మాణంలో సక్రమంగా వాటర్ ప్యూయరింగ్ చేయటం లేదని,కాంట్రాక్టర్,గ్రామ సర్పంచ్ ఇష్టారాజంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని షరీఫ్ తెలిపారు.అధికారుల సమక్షంలో సిసి రోడ్లు పోయాల్సి ఉండగా గ్రామంలో అలా జరగడం లేదని, నిబంధనలు ఉల్లంఘించి సిసి రోడ్లు పోశారని మండిపడ్డారు.పంచాయతీరాజ్ శాఖ ఏఈ సీసీ రోడ్లను పర్యవేక్షించడంలో పూర్తిగా విఫలం చెందారని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు జనవేని విజయ్, నర్సింగోజు విజయ్,రావుల రవీందర్,సయ్యద్ చిన్న ఫకీర్, మహమ్మద్ పటాన్ సలీం, సయ్యద్ కమల్,తదితరులు ఉన్నారు.





## ఎస్సి కాలనీకి తీరిన నీటి కష్టాలు

**కమ్మర్పల్లి ఏప్రిల్ 15 (జనంసాక్షి)**

మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని ఎస్సి కాలనిలో గత కొన్ని రోజులుగా రెండు బోరుబావులు పాడై,వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉండి తీవ్ర నీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కాలనీ వాసులు ఈ పరిస్థితిని గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించి ఎస్సి కాలనిలో బోర్ వేయించి వెంటనే మోటార్ బిగించి నీటిని విడుదల చేశారు.దీనితో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ నీటి సమస్య గురించి చెప్పగానే తక్షణమే స్పందించి తాగునీటి సమస్య పరిష్కారం చేసినందుకు గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్,ఉప సర్పంచ్ తక్కురి శేఖర్ మరియు నీటి సమస్య పరిష్కారం కోసం ఎంతో బాధ్యతాయుతంగా ముందుండి నడిపించిన వార్డ్ మెంబెర్ దాసరి రాకేష్ కు కాలనీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సంతోష్,అజయ్, సాదుల్లా,సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వన్నెల రాజేశ్వర్,మారుపక నరేష్, సల్మాన్ ,ఉబేద్,బండి ఆంజనేయులు,సదానంద్ వీరన్న కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

❑ఇంటర్ విద్య అధికారి ❑ఇంటర్ ఫలితాల పై ప్రిన్సిపాల్ లతో సమీక్ష

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 15 (జనంసాక్షి):**

2025B26 విద్య సంవత్సరం ఇంటర్ ఫలితాల పై జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ బుధవారం ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ లతో ఇంటర్ విద్య కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ లు ఆయా కళాశాలల అధ్యాపకులతో వెంటనే సమావేశం నిర్వహించి ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆయా సబ్జెక్ట్ లలో సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఫెయిల్ విద్యార్థులతో వెంటనే పరీక్ష ఫీజులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ మాట్లాడుతూ అన్నారు. మే 13 నుండి రాజీ సప్లిమెంటరీ పరీక్షలకు ప్రత్యేక తరగతులకు విద్యార్థులు, అధ్యాపకులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు. ఫలితాల సమీక్షలో ఆయన మాట్లాడుతూ తక్కువ ఫలితాలు సాధించిన కళాశాలల ప్రిన్సిపాల్ లు తగిన శ్రద్ధ వహించాలని ఆదేశించారు.కళాశాలలు తిరిగి తెరిచేలోగా అన్ని సివిల్ పనులు పూర్తి చేయించాక నిధుల వినియోగం పై యుటిలైజేషన్ సర్టిఫికేట్ లు అందజేయాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు.విద్యుత్ వైరింగ్ ఇతర ఫిట్టింగ్ లు అన్ని మరమ్మతులు కళాశాలలు తెరిచేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు





## విద్యుత్ ఆర్టిజన్స్ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలి..

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి డిమాండ్..**

**అంతర్గాం, జనంసాక్షి :**

గత వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం మండలం మల్యాల పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మద్దతు పలికారు. బీఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆర్టిజన్స్ కు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో వీరి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండున్నర ఏళ్ల నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎండ విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్క పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో భట్టి విక్రమార్క పాదయాత్ర చేసిన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఇవన్నీ పక్కనపెట్టిన సర్కారు ఆర్టిజన్ కార్మికులను భయపెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం గురించి ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నామన్నారు. అయితే ప్రమాదకర పరిస్థితిలో పనిచేస్తున్న వీరిని రెగ్యులర్ చేయాలని అన్నారు. అదేవిధంగా పర్మనెంట్ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాలైన రూల్స్, రెగ్యులేషన్స్, బెనిఫిట్స్ అందజేయాలని పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండీ జాహిద్ పాషా, బూరుగు వంశీకృష్ణ, అల్లిగణేష్ నడిపెల్లి సాయి, నూతి రాజకుమార్ తో పాటు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తో పాటు ఆర్టిజెన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జై కిసాన్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కొత్త మహేష్

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 15 ( జనంసాక్షి)**

కరీంనగర్ 16వ డివిజన్ మల్కాపూర్ జై కిసాన్ రైతు సంక్షేమ సంఘం కు జరిగిన ఎన్నికల్లో మాజీ అధ్యక్షులుగా పనిచేసిన గుంటపల్లి రవికుమార్ పై మాజీ ప్రధాన కార్యదర్శి కొత్త మహేష్ అత్యధిక మెజారిటీతో గెలుపొందారు, రైతు సంక్షేమ సంఘం లో 163 మంది సభ్యులు ఉండగా 99 శాతం 160 మంది సభ్యులు ఓటింగ్లో పాల్గొన్నారు.రవికుమార్ కు 45 ఓట్లు, మహేష్ కు 115 ఓట్లు వచ్చినవి.ప్రధాన కార్యదర్శిగా పల్లె సంతోష్ కుమార్ ,కోశాధికారిగా గంగాధర నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యుల సమక్షంలో మొత్తం కార్యవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం ఉదయం 10 గంటలకు చేస్తుంది ఎన్నికల్లో ఓట్లు




వేసి గెలిపించిన సంక్షేమ సంఘం సభ్యులకు కొత్త మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారిగా నరహరి లక్ష్మారెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు, పర్యవేక్షకులుగా కాంతాల జగన్ రెడ్డి కార్పొరేటర్ ,కాసారపు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ వ్యవహరించినారు.

## “బాలల భవిష్యత్తుకు బలమైన బాటలు వేసే ఆపిల్ కిడ్స్”

**- ఆపిల్ కిడ్స్‌లో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్-డే వేడుకలు..**

**గోదావరిఖని, జనంసాక్షి:**

పారిశ్రామిక ప్రాంతంలో విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన శ్రీ ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ప్రిన్సిపల్ గాలి సునీత ఆధ్వర్యంలో అమృత రాజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహ లతో నిండిపోయింది. చిన్నారుల కేరింతలు, ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు, రంగు రంగుల వేషధారణలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిథులు ఈ ప్రదర్శనలను ఆస్వాదిస్తూ చిన్నారుల ప్రతిభను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గాలి సునీత మాట్లాడుతూ, “విద్యార్థుల సమగ్రాభివృద్ధి మా ప్రధాన లక్ష్యం. ఆధునిక టెక్నాలజీ, నాణ్యమైన బోధన, సదుపాయాలతో పిల్లలను భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దుతున్నాము” అని తెలిపారు.అలాగే విద్యార్థుల బంగారు




భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందించడంపై పాఠశాల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు.పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, వారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అరుణ, సుస్మిత, ఫర్హానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ వేడుక చిన్నారుల జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచింది.

## రహదారులపై వడ్ల సిరులు

### నరకానికి దారులు

**సిరికొండ ఏప్రిల్ 15 (జనంసాక్షి)**

సిరికొండ మండల పరిధిలో భీంగల్ నుండి కామారెడ్డి వెళ్లే ప్రధాన రహదారిలో రైతులు వడ్లను ఎండబెట్టడం పెరుగుతోంది. పంట కోత అనంతరం తేమ తగ్గించేందుకు రైతులు గ్రామీణ రహదారులను వినియోగిస్తున్నారు. అయితే ఈ విధానం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.రహదారులపై వడ్ల గుట్టలు వేసి ఎండబెట్టడం వల్ల వాహనాలు జారిపడే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ సైతం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తూ, రహదారులపై వడ్లు ఎండబెట్టకూడదని సూచిస్తోంది.అయితే రైతులు మాత్రం గిడ్డంగులు, సరైన ఎండబెట్టే ప్రదేశాలు లేకపోవడం వల్ల ఈ విధానాన్ని అనుసరిస్తున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ సదుపాయాలు కల్పిస్తే సమస్య తగ్గుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వం, అధికారులు తగిన చర్యలు తీసుకుని రైతులకు వడ్లు ఎండబెట్టే స్థలాలు ఏర్పాటుచేయించడంతో పాటు రహదారి భద్రతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



# ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో దోస్త్ డిస్ట్రిక్ట్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15 (జనంసాక్షి)** 2026?27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్ల కోసం రూపొందించబడిన దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్, తెలంగాణ) నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి మే 13న విడుదల చేసింది.దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు, కరీంనగర్ జిల్లాకు సంబంధించి స్థానిక ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో దోస్త్ డిస్ట్రిక్ట్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభించారు.




మొదటి విడత షెడ్యూల్: విద్యార్థులు రూ.200 చెల్లించి ఏప్రిల్ 15 నుండి మే 7 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
ఏప్రిల్ 30 నుండి మే 8 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి.
మే 14న సీట్ల అలాట్మెంట్ జరుగుతుంది.
మే 15 నుండి మే 23 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలి.
రెండవ విడత:
రిజిస్ట్రేషన్లు: మే 15 – మే 23
వెబ్ ఆప్షన్లు: మే 15 – మే 26
అలాట్మెంట్: మే 30
సెల్ఫ్ రిపోర్టింగ్: మే 31– జూన్ 5
మూడవ విడత: రిజిస్ట్రేషన్లు: మే 31 ? జూన్ 15
వెబ్ ఆప్షన్లు: మే 31 – జూన్ 16
అలాట్మెంట్: జూన్ 20
సెల్ఫ్ రిపోర్టింగ్: జూన్ 20 – జూన్ 25

మొదటి, రెండవ, మూడవ విడతల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు జూన్ 20 నుండి జూన్ 27 వరకు ఒరిజినల్ టీసీ, ఇతర ధృవపత్రాలతో కళాశాలలో రిపోర్ట్ చేసి సీటును కన్ఫర్మ్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక సదుపాయాలు, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ ఒ వర్చువల్ క్లాస్ రూమ్స్, ప్లేస్‌మెంట్స్, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ద్వారా క్రమశిక్షణ, సేవాభావం పెంపొందిస్తారని చెప్పారు. విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కూడా కలదు. విద్యార్థులు దోస్త్ ద్వారా ఎస్సారార్ డిగ్రీ కళాశాల (కోడ్: 7172) ను ఎంపిక చేసి తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. దోస్త్ అడ్మిషన్లకు సంబంధించి https://dost.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేయవచ్చు. ఏవైనా సమస్యలు ఎదురైతే కళాశాలలోని దోస్త్ డిస్ట్రిక్ట్ హెల్ప్ లైన్ సెంటర్‌ను సంప్రదించాలి. సంప్రదించవలసిన నంబర్లు: 8639940661 డా. ఆర్. రామకృష్ణ (దోస్త్ కోఆర్డినేటర్), 9949394913 డా. వి. శ్రీనివాస్ (టెక్నికల్ అసిస్టెంట్) ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పి. నితిన్, టి. రాజయ్య, డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, డాక్టర్ హర్ జోత్ కౌర్, డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఎం. సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు
## డి.ఎస్పీ. నాగేంద్రాచారి

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 15 (జనంసాక్షి)** ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని డీ.ఎస్పీ, నాగేంద్ర చారి అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్,రవాణా శాఖ




ఆధ్వర్యంలో సిరిసిల్లలోని నేతన్న చౌరస్తా వద్ద వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణం చేసే సమయంల్లో మనం చేసే చిన్న చిన్న తప్పిదాలు మనతో పాటు ఎదుటివారి కుటుంబాలని రోడ్డుపై పడేయవచ్చని,ట్రాఫిక్ నింబంధనలు ఉన్నది మీ రక్షణ కోసమే అని ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు.వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయరక్షణార్థం హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనాలు నడిపే సమయంల్లో మొబైల్ ఫోన్ వాడవద్దని,తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజలు వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ రక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ శ్రీకాంత్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్,పృథ్వీధర్ పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# ప్రియమైన నాన్నా..

- హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించండి..
- విద్యార్థుల భావోద్వేగ పోస్ట్ కార్డ్ లేఖలతో రోడ్డు భద్రతపై చైతన్యం..
- వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :** పాఠశాలల వద్ద రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమాలు .. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. బుధవారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేన రెడ్డి అధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ (అరైవ్ –అలైవ్ ) కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల భద్రతను పరిరక్షించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా పాఠశాలలు, కాలనీలు, ప్రధాన చౌరస్తా, రహదారుల వద్ద , పలు పాఠశాలల్లో రోడ్డు భద్రతపై వద్ద విద్యార్థులు, పోలీస్ సిబ్బంది మానవ హారాలు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ అవగాహన సమావేశాలు నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు.హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, సురక్షితంగా రోడ్డు దాటే విధానం వంటి అంశాలను విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించి అవగాహన కల్పించారు. స్కూల్స్ లలో భద్రత, ప్రమాదాల నివారణ భాగంగా అవగాహనా కల్పించి విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టబడింది. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై, ట్రాఫిక్ నిబంధనలపై లేఖలు రాయించే ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టి ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని విద్యార్థులు వారి ప్రియమైన నాన్నగారికి, రోడుపై చాలా ప్రమాదాలు అవుతాయి. నాన్న హెల్మెట్ ధరించు మాకు తీసుకొనిరా. నాకు ఇంకా అమ్మకు కూడా హెల్మెట్ తీసుకు రా అని లేఖల ద్వారా విద్యార్థులు విజ్ఞప్తి చేశారు×. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆటో లలో ఓవర్ లోడ్ ,పాఠశాల వాహనాల్లో అనుమతికి మించిన విద్యార్థులను తరలించడంపై తనిఖీలు , మైనర్ డ్రైవింగ్, చిన్నపిల్లలతో ట్రిపుల్ రైడింగ్, వంటి కేసులపై చలాన్లు విధించబడ్డాయి. పాఠశాలల సమీపంలో అతివేగంగా వాహనాలు నడపడం, పిల్లలు, రైడర్లు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై అవగాహనా కల్పించారు. ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాలలో గోదావరిఖని వంట ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ ఐ రమేష్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే" సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15 ( జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రత కోసం నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ మూడోవ దశ కార్యక్రమంలో భాగంగా, "చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే" సందర్భంగా కరీంనగర్ ఎఎవి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్, వివేకానందపురి, కరీంనగర్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలమ్ మార్గదర్శకత్వంలో జరిగింది.ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ ఎఎవి టౌన్ ఎస్ హెచ్ ఓ జి. తిరుమల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, సుమారు 200 మంది విద్యార్థులు, పాఠశాల ప్రిన్సిపాల్ డా. రితేష్, పాఠశాల సిబ్బంది, సబ్ ఇన్‌స్పెక్టర్ బి. చెరాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, పాదచారులుగా సురక్షితంగా నడవడం, స్కూల్ బస్సుల్లో సురక్షితంగా ఎక్కడం–దిగడం, రోడ్డు దాటే సరైన విధానం, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు.అదేవిధంగా చట్టపరమైన చర్యలపై కూడా అవగాహన కల్పించారు. మైనర్ డ్రైవింగ్, పాఠశాలల వద్ద అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, అనుమతించిన సంఖ్యకు మించి విద్యార్థులను వాహనాల్లో తీసుకెళ్లడం వంటి ఉల్లంఘనలపై విధించే జరిమానాల గురించి వివరించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు "హెల్మెట్ వినియోగం"పై తల్లిదండ్రులను ప్రోత్సహించేలా లేఖ రచన పోటీ నిర్వహించారు. అలాగే విద్యార్థులు, సిబ్బంది కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కోసం హ్యూమన్ చెయిన్ ఏర్పాటు చేశారు. తదనంతరం అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించగా, పాఠశాల సమీప రహదారిలో వేగ నియంత్రణ కోసం స్పీడ్ స్టాపర్లను ప్రారంభించారు. దీని ద్వారా అధిక వేగాన్ని నియంత్రించి రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా పోలీసులు తెలిపారు.

# రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలి

## జగిత్యాల రూలర్ సీఐ సుధాకర్



రాయికల్ (జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల రూరల్ సీఐ సదాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న వయస్సు నుండే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండా లని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. 'అతి వేగం ప్రమాదకరం' అని గుర్తిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరు కోవడమే లక్ష్యంగా ఉండాలని తెలిపారు. మండల విద్యాధికారి ఎంఈ ఓ రాఘవులు మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి వివరించి సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ తో పాటు సామాజిక స్పృహ కల్పించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడ తాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్ రావు, గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి -వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, గ్రామ వార్డు మెంబర్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గురువుకు గురుదక్షిణగా ఆర్థిక సహాయం అందజేత



చొప్పదండి, ఏప్రిల్ 15 (జనంసాక్షి): సీనియర్ పాత్రికేయులు, 2006 నుండి 2014 వరకు శారదా స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేసిన సంబోజి శేఖర్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువుకు గురుదక్షిణగా పూర్వ విద్యార్థులు 2,10,000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూమా జీవితాలకు వెలుగు చూపిన దీప స్తంభం జ్ఞానం మాత్రమే కాదు, విలువలు నేర్పిన మహానుభావుడు మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఆదర్శ గురువు అని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం తీరని లోటని మమ్మల్ని విడిచిపోయిన ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఆయన చూపిన మార్గంలోనే మేము ముందుకు సాగుతామని, ఆయనచేసి బోధనలు ఎప్పటికీ మా జీవితాలకు మార్గదర్శకం అని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు జగన్మోహన్, రత్నాకర్, మల్లేశం, స్వప్న లు అభినందించారు.

## ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ



మెట్‌పల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టి యు డబ్ల్యు జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రెస్ క్లబ్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, సంయుక్త కార్యదర్శి పింజరి శివకుమార్, కార్యవర్గ సభ్యులు మహేందర్ ,బొల్లం రాజు, కుర్ర రాజేందర్, హైమద్, రఫీ హులా, సభ్యులు అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పిసి పిఎన్ డిటి ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవు

## హుజురాబాద్ డిప్యూటీ డి ఎం & హెచ్ ఓ డాక్టర్ శ్రావణ్



జమ్మికుంట, ఏప్రిల్ 15 (జనంసాక్షి): హుజురాబాద్ డిప్యూటీ డి ఎం & హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ జమ్మికుంట పట్టణంలోని మెగా దయాగ్నస్ సెంటర్ ను,లోటస్ దయాగ్నిస్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీ లో భాగంగా సెంటర్ నిర్వాహకులకు పి సి పి ఎన్ డి టి ఆక్టును (గర్భధారణకు ముందు,ప్రసవపూర్వ నిర్ధారణ పద్ధతులు లింగ ఎంపిక నిషేధం చట్టం, 1994.) పకడ్బందీగా అమలు చేయాలని రికార్డులను ఫారం ఎఫ్ లో పొందుపరచాలని, ఒకవేళ రికార్డులు ఫారం ఎఫ్ లో పొందుపరచకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి మీద పిసి పి ఎన్ డి టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందనిఅలాగే దయాగ్నిసిస్ సెంటర్ కు వచ్చే పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం,సూపర్వైజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

సిరికొండ ఏప్రిల్ 14. (జనంసాక్షి ) సిరికొండ మండలంలో భారత రాజ్యాంగ శిల్పి డా!! బి .ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు సమాజంలో సమానత్వం, న్యాయం కోసం చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.కొన్ని చోట్ల ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.ఈ వేడుకలు మండల వ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగి, అంబేద్కర్ గారి ఆలోచనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చేలా నిలిచాయి.



# యజమానులు పాలిస్టర్ కూలి పెంచాలి

## పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, మూషం రమేష్

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 15 (జనంసాక్షి) పాలిస్టర్ కూలి పెంచాలని కోరుతూ ఈ నెల 20న ఒక్కరోజు సమ్మెకు పిలుపునిచ్చినట్లు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషంరమేశ్ తెలిపారు. సిరిసిల్లలోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 20వ తేదీన వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఒకరోజు సమ్మెలో భాగంగా పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం ముందు జరిగే దీక్షలో కార్మికులు ఆసాములు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇప్పటికే అగ్రిమెంటు అయిపోయి రెండు సంవత్సరాలు అవుతుందని అయినా యజమానులు కూలి పెంచడం లేదని తెలిపారు. యజమానులు కూలి పెంచకుండా కాలయాపన చేస్తే నిరవధిక సమ్మెకు కూడా వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ, జిల్లా నాయకులు సిరిమల్లె సత్యం, ఒగ్గు గణేష్, దూస్ అశోక్, ఉడుత రవి, ఆడెపు మోహన్, బిజిగం సురేష్, స్వర్గం శేఖర్, బింగి సంపత్, గడ్డం రాజశేఖర్, శ్రీపతి రమేష్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.




# నీరటి శ్రీనివాస్ కు దళితరత్న అవార్డు



చందుర్తి ( జనంసాక్షి ): మండలంలోని మూడపల్లి గ్రామానికి చెందిన నీరటి శ్రీనివాస్‌కు దళిత రత్న అవార్డు లభించింది. శ్రీనివాస్ ప్రస్తుతం మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.సమాజంలో జరుగుతున్న సాంఘిక, సామాజిక వివక్షపై దళితులను చైతన్య పరచడంతో పాటు పోరాటం చేస్తున్నారు. అంతేకాక మాలమహానాడు బలోపేతానికి ఆయన ఎంతగానో కృషి చేస్తున్నారు. మంగళవారం డా. బిఆర్. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కో కన్వీనర్ డా. అల్లిబిల్లి సుధాకర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇది ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# లోయర్ మానేర్ డ్యామ్‌లో బాలుడు మునిగి మృతి

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

కరీంనగర్ క్రైమ్ ఏప్రిల్ 15 ( జనం సాక్షి) కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో విషాదకర ఘటన నమోదు అయింది. కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామ పరిసర ప్రాంతంలోని లోయర్ మానేర్ డ్యామ్ వద్ద ఓ బాలుడు ప్రమాదవశాత్తు మునిగి మరణించాడు.పోలీసుల వివరాల ప్రకారం, 14-04-2026 తేదీన సాయంత్రం సుమారు సమయంలో చింతకుంట గ్రామానికి చెందిన బింగి అర్షిత్ కుమార్ (సుమారు 15 సంవత్సరాలు) డ్యామ్ వద్ద ఆడుకోవడానికి వెళ్లాడు. ఈ సమయంలో అనుకోకుండా జారి నీటిలో పడిపోవడంతో మునిగి మృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటనపై బాలుడి తండ్రి బింగి రాజేంద్ర ప్రసాద్ 15-04-2026 తేదీన కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.



# మక్కాన్ సింగా.. మజాకా!

❑ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన జిల్లా అధ్యక్షుని ఘాటు హెచ్చరికలు

❑ మా ముఖ్యమంత్రి శ్రీధర్ బాబే ❑శ్రీధర్ బాబును ఏమైనా అంటే అడ్డంగా నరికేస్తాం

❑ మంత్రి సాక్షిగా రెచ్చిపోయినమక్కాన్సింగ్,బాధ్యతయుతమైన ఎమ్మెల్యేగా ఉండి బెదిరింపు పనులు,శ్రీధర్ బాబును సీఎం చేసిన మక్కాన్సింగ్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
తన పాత నైజాన్ని బయటపెట్టారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్. తన హెచ్చరికలతో ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబే !!మా ముఖ్యమంత్రి అంటూ సంబోధించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చాంశానియంగా మారింది. స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు విగ్రహావిష్కరణలో రెచ్చిపోయి తన ప్రసంగంలో శ్రీధర్ బాబు పై ఉన్నటువంటి మమకారాన్ని చాటుకోవడం ఏకంగా మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబును ముఖ్యమంత్రిగా చేయడం సంచలనంగా మారింది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలుపొందిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, గతంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ,రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ప్రతిపక్ష పార్టీలైన సరే ఇతర వ్యక్తులు ఎవరైనా మాటలు అంటే సహించేది లేదని అవసరం అయితే తల తీసి వేయడానికి అయినా వెనకాడమని మన రౌడీయిజాన్ని ప్రదర్శించడం వెనక ఉన్నటువంటి పరిస్థితులను గమనిస్తే, ఎమ్మెల్యేగా ప్రజలకు ఏ పాటి సేవ చేస్తారో అర్థం అవుతుందని పలువురు ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాదని మా ముఖ్యమంత్రి శ్రీధర్ బాబే అంటూ బహిరంగంగా ప్రజా వేదికలో మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తోంది. మక్కాన్సింగ్ మాట్లాడడం వెనువెంటనే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వెనుక వేసుకుని రావడం చకాచకా జరిగిపోయాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి స్వేచ్ఛ స్వాతంత్ర్యం వాక్ స్వాతంత్ర్యం ఏ పార్టీలో లేకపోవచ్చునన్న వార్తలు గుప్పు మంటున్నాయి.ఇప్పటికైనా ప్రజల ఓట్ల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ఎమ్మెల్యేగా తన భాషను, పదజాలాన్ని మార్చుకోవాలని ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్క ఎమ్మెల్యే జాగ్రత్త పడాలని పలువురు కోరుకుంటున్నారు.



## అంబేడ్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగిన బిజెపి నేతలు!!

**– పారిశుద్ధ్య కార్మికులనుసత్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి,బిజెపి నాయకులు,కార్యకర్తలతో కలిసి కాళ్లు కడిగి,ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ, పట్టణాభివృద్ధికి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు గొప్ప సేవలు అందిస్తున్నారని, కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వారిని సత్కరించడం ద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నామని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల కు ఉన్నటువంటి ప్రతి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. లేనియెడల పారిశుద్ధ్య కార్మికుల పక్షాన బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమ కన్వీనర్ ఎనగందుల ఎల్లయ్య, కోట నాగేశ్వర్, లంక శంకర్, బండారి లత, మల్కా భాగ్యలక్ష్మి, ఎర్రం సంతోష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్,ఆగండ్ల గట్టయ్య, మాటూరి వెంకటస్వామి,గోస్కుల రవి, శాలిగంటి కొమురయ్య, దాసరి చందు తదితరులు పాల్గొన్నారు. కాగా పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగిన బిజెపి పార్టీ నేతల కార్యక్రమం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శిథిలవాస్తలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ తరలింపు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**



గత కొంతకాలంగా మున్సిపల్ పట్టణంలో ట్యాంక్ రోడ్ రెండో వార్డు లోని కీర్తిశేషులు పెంట దేవేందర్ ఇంటి ఆవరణలో శిథిలావస్థలో ఉన్నటువంటి దాదాపు 80 సంవత్సరాల క్రితం అమర్చినటువంటి ట్రాన్స్ఫార్మర్, ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు రెండో వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు తో కలిసి ఆ ఇంటి వారికి,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాన్స్ఫారంను తీసివేసి,వేరే ప్రదేశంలో పిల్లర్ స్లాపు వేసి దానిపైన అమర్చడానికి బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ,శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో,వార్డు ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణకు,రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లుకు కృతజ్ఞతలు తెలిపారు.




## 9వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**- హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం 9వ వార్డులో కౌన్సిలర్ తొ ర్రికొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ హాజరై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, చింతల రాజు,ఉట్ల వర ప్రదీప్, గాదాసు మంజుల రవీందర్, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, గరిగే శ్రీనివాస్, ఈర్ల శేఖర్, అమీర్ శెట్టి రాకేష్, సిద్ధ తిరుపతి, కల్వల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక,పై సమీక్ష సమావేశం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల యాక్షన్ ప్లాన్పై బుధవారం, కీలక సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.మహిళా గ్రూప్ సి ఓ లతో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో గురువారం జరగనున్న ప్రజాపాలన కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదురాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల ఎంపీడీవో దివ్య దర్శన్ రావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, కార్యాచరణపై అధికారులకు సూచనలు ఇవ్వబడినట్లు తెలిపారు.





## ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు సర్పంచ్ రమాదేవి సంపత్

**ఎలిగేడు,ఏప్రిల్ 15(జనంసాక్షి) :**
ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ర్యాకల్దేవ్పల్లి సర్పంచ్ రమాదేవి సంపత్ పేర్కొన్నారు. ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో చలివేంద్రశీ వేసవి కాలం దృష్ట్యా గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో చెమట పట్టి శరీరం డిహైడ్రేషన్ కు గురికావడం వల్ల నీటిని ఎక్కువ తాగాలని,అవసరమైతే తప్ప ప్రజలు మధ్యాహ్నం బయటికి వెళ్లొద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడిగే శివ కృష్ణ గౌడ్,వార్డు సభ్యులు ఎడ్ల సతీష్, గుడికందుల చంద్రకళనరేష్, పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి

**– డీసీపీ బి. రామ్ రెడ్డి – ఎంజేపీటిబీసీడబ్ల్యూ పాఠశాలలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం – విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం**

**– విద్యార్థుల భవిష్యత్తుపై మార్గ నిర్దేశం**

సుల్తానాబాద్,ఏప్రిల్ 15(జనంసాక్షి) : సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్ర కుమార్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్లోని ఎంజేపీటిబీసీడబ్ల్యూ పాఠశాలలో "అరైవ్ అలైవ్ " రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ,ఏసీపి జి. కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పోలీస్ అధికారులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై, వారి అభిప్రాయాలు తెలుసుకుని, ట్రాఫిక్ నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన లో భాగంగా విద్యార్థులకు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, రోడ్డును సురక్షితంగా దాటే విధానం వంటి ముఖ్యమైన అంశాలపై వివరంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించమని చెప్పాలని డీసీపీ సూచించారు. కుటుంబ స్థాయిలో మార్పు తీసుకురావడంలో విద్యార్థుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.విద్యార్థులకు వారి భవిష్యత్తు లక్ష్యాలపై విలువైన సూచనలు, క్రమశిక్షణ, కృషి, మరియు మంచి అలవాట్లు జీవితంలో విజయం సాధించడానికి అవసరమని తెలిపారు.కార్యక్రమం అనంతరం పోలీస్ అధికారులు విద్యార్థులతో కలిసి సమూహ భోజనం చేసి విద్యార్థులతో సాన్నిహిత్యం పెంచుతూ, పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత బలపరిచారు.అరైవ్,అలైవ్,కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తోంది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని డీసీపీ రామ్ రెడ్డి తెలిపారు.